
కరీంనగర్: యజ్ఞవరహాస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి గంగుల, కుటుంబ సభ్యులు


వెల్గటూర్: మ్యానిఫెస్టోను చూపుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్


జగిత్యాల: నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


కోరుట్ల రూరల్: నాగులపేటలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ


వేములవాడ రూరల్: మల్లారంలో ఎన్నికల ప్రచారంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు గొర్రె పిల్లను అందజేసిన గొల్లకుర్మలు


గోదావరిఖని: ప్రజా అంకిత యాత్రలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్


అక్కన్నపేట: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం


చిగురుమామిడి: ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్ కుమార్


ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తదితరులు


బొమ్మకల్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి గంగుల కమలాకర్


జమ్మికుంట: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి , మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

# కారు.. ప్రచార జోరు

- దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ఊరూరా ప్రచారం.. జనంతో మమేకం
- కలియదిరుగుతున్న అభ్యర్థులు.. రోడ్‌షోలు, ర్యాలీలు
- పల్లె, పట్టణాల్లో పెరుగుతున్న మద్దతు.. బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ తీర్మానాలు
- పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా వలసలు
- రామగుండంలో ఎమ్మెల్యే చందర్ ప్రజా అంకిత యాత్ర
- మంథని, పెద్దపల్లిలో జడ్పీ చైర్మన్ మధు, ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

గులాబీ జోష్‌మీదున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నది. ప్రతిపక్షాలు అందుకోలేని ఎత్తులో పరుగులు పెట్టిస్తున్నది. ఇంటింటికీ చేరువవుతూ, మద్దతు కూడగడుతున్నది. కాగా, ఎక్కడికి వెళ్లినా గులాబీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వివిధ పార్టీల కేడర్ అంతా ఇంటి పార్టీలో చేరిపోతున్నది. ఇంకా ప్రతిపక్షాలు అభ్యర్థుల ఎంపికలోనే ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ చూసినా గులాబీ దళాల సందడే కనిపిస్తోంది.

- జగిత్యాల, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ)

వెల్గటూర్ మండల కేంద్రం, ధర్మపురి పట్టణంలో అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అలాగే జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్‌కుమార్ సమక్షంలో రాయికల్ మండలం అల్లీపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘ రాష్ట్ర సీనియర్ నాయకులు, టీఎమ్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ప్రవీణ్ కుమార్, 10 మంది యువత కలిసి మండల కోఆప్షన్ సభ్యులు ఎంఏ మోఖీద్ ఆధ్వర్యంలో, అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన 60 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో రాత్రి విస్తృత ప్రచారం చేశారు. కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలం బొమ్మకల్‌లో మంత్రి గంగుల కమలాకర్ విస్తృత ప్రచారం చేశారు. ముందుగా యజ్ఞవరాహస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆయన, రోడ్‌షో నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.




కరీంనగర్: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు స్వాగతం పలుకుతున్న బొమ్మకల్ గ్రామస్తులు


తిమ్మాపూర్: పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి


మంథని: కమాన్‌పూర్‌లో యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఈద శంకర్‌రెడ్డి


సుల్తానాబాద్ : ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత


గంగాధర: మధురానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్